జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 131 | హైదరాబాద్, జులై 25 మంగళవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మణిపూర్‌పై భగ్గుమన్న పార్లమెంటు

## ప్రధాని ప్రకటనకై పట్టుబట్టిన ప్రతిపక్షాలు
## స్వల్పకాలిక చర్చతో సరిపుచ్చాలని ప్రభుత్వ యత్నం
## మూడో రోజూ స్తంభించిన ఉభయ సభలు
## గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష ఎంపిల ఆందోళన
## ఆప్ రాజ్యసభ నేత సంజరు సింగ్ సస్పెన్షన్




న్యూఢిల్లీ బ్యూరో : మణిపూర్ హింసాకాండ పార్లమెంటును వరుసగా మూడో రోజూ కుదిపేసింది. హత్యలు, అమానుష అకృత్యాలతో తల్లడిల్లుతున్న మణిపూర్‌లో పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ప్రభుత్వం ఎంతకీ దిగిరాకపోవడంతో ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో పలు మార్లు వాయిదా పడి చివరికి మంగళవారానికి పూర్తిగా వాయిదా పడ్డాయి. అంతకుముందు ఆప్ రాజ్యసభ నేత సంజరు సింగ్‌ను ఈ సమావేశాలు ముగిసేంతవరకు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించడం ప్రతిపక్షాలకు పుండు మీద కారం చల్లినట్టయింది. మణిపూర్‌లో భయానక పరిస్థితిపై దేశమంతా ఆందోళనతో ఉంటే బిజెపి ఎంపీలు అంతగా ప్రాధాన్యత లేని అంశాలను ముందుకు తెచ్చి దీనిపై చర్చించాలని నోటీసులిచ్చారు. (మిగతా 2లో..)


# ప్రభుత్వ ఉద్యోగులుగా వీఆర్‌ఏలు..

## ఉత్తర్వులు జారీచేసిన సీఎస్



హైదరాబాద్: తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు చిహ్నంగా మిగిలిన వీఆర్‌ఏ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం కేసీఆర్ ప్రకటించినట్టుగానే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 20,555 మంది వీఆర్‌ఏలను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నారు. సీఎం ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి సోమవారం వీఆర్‌ఏల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. రాష్ట్రంలో వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ, సర్దుబాటు, స్థిరీకరణ అంశాలపై ఆదివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నీరటి, మసూరు, లషర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలుచుకుంటున్న, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన వీఆర్‌ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ఈ సమావేశంలో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ఇవాళ విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల కాపీని వీఆర్‌ఏల జేఏసీ నేతలకు అందజేశారు. దాంతో రాష్ట్రంలోని వీఆర్‌ఏలు అంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


## 517 అడుగులకు పడిపోయిన
# సాగర్ నీటిమట్టం..




నాగార్జునసాగర్ (నందికొండ), : సాగర్ నీటిమట్టం పడిపోతోంది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులు. ఇది 312 టీఎంసీలకు సమానం. కాగా సోమవారం ఉదయం నాటికి సాగర్ నీటిమట్టం 516.60 అడుగులుగా ఉంది. ఇది 142.9715 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటిమట్టం 510 అడుగులు, ఇది 133.00 టీఎంసీలకు సమానం. అంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నుంచి మరో 8 టీ-ఎంసీల నీటిని మాత్రమే వాడుకునే వీలు ఉంది. సాగర్ ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ జంట నగరాలకు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు గ్రామాలకు త్రాగునీరు సరఫరా అవుతోంది. ఇప్పుడున్న నీటి నిల్వలు తాగునీటి అవసరాలకే సరిపోతాయని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు.ఎగువ ప్రాంతంలో ఉన్న శ్రీశైలం జలాశయంలో 806.00 అడుగుల నీరు మాత్రమే ఉండగా ఇప్పటివరకు కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షాలు పడిన ఆనవాళ్లు లేవు. ఆల్మట్టి, నారాయణపూర్, తుంగభద్ర లాంటి ప్రాజెక్టులన్నీ వట్టిపోయాయి. ఈ ప్రాజెక్టులన్నీ నిండితేనే దిగువకు నేరు వచ్చి చేరుతుంది. (మిగతా 2లో..)

## పోలీసులకు
# తలనొప్పిగా మారిన కేబుల్ బ్రిడ్జి..

### ఏం చేయాలా అని తలలు పట్టుకుంటున్న అధికారులు



హైదరాబాద్, జులై 24: దుర్గం చెరువు బ్రిడ్జి ఇప్పుడు సూసైడ్ స్పాట్‌కి అడ్డాగా మారింది. గత కొద్దిరోజులుగా వరుసగా జరుగుతున్న ప్రమాదలతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఓ వైపు ప్రమాదాలు నివారించేందుకు చర్యలు తీసుకుంటున్న అవి పెద్దగా ఫలితం ఉండటం లేదు. దీంతో ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి చూసేందుకు రోజు వందల మంది వస్తుంటారు.పుట్టిన రోజు మొదలు ఇతర ఈవెంట్‌లను కేబుల్ బ్రిడ్జిపై జరుపుకునేందుకు యూత్ ఆసక్తి చూపిస్తూ ఉంటారు. అలాంటి వారిని గుర్తించడం పోలీసులకు ఇబ్బందిగా మారింది. ఆత్మహత్య చేసుకోవాలనే వారికి బ్రిడ్జి సులువుగా ఉంది. నీటిలో దూకిన వారిని కాపాడటం కూడా అసాధ్యం. ఈ ఆత్మహత్యలు నిరోధించడానికి పోలీసులు పక్కాగా ప్లాన్ చేస్తున్నారు. 24 గంటల పాటు కేబుల్ బ్రిడ్జి పై నిఘా ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. బ్రిడ్జిపై అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల కదలికల పై నిఘా పెట్టనున్నారు. ఎక్కువ సేపు వచ్చి బ్రిడ్జి పరిసరాల్లో ఉంటే పంపించేలా ప్రణాళిక చేస్తున్నారు. సీసీ కెమెరాల ద్వార కంట్రోల్ రూమ్‌లో ఉంటూ పర్యవేక్షిస్తున్నారు. నీటి మధ్యలో బోట్స్‌తో తరుచుగా రౌండ్స్ వేయనున్నారు. బ్రిడ్జిపై నుండి నీటిలో దుకాకుండా జీహెచ్ఎమ్‌సీతో పాటు ఇంజన్5 సిబ్బందితో సంప్రదిస్తున్నారు. బ్రిడ్జి పై నుంచి దుకాకుండా ఉండేలా నివారణ చర్యలపై కసరత్తు చేస్తున్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చెరువు మధ్యలో ఉండటంతో సూసైడ్‌కు అడ్డాగా మారింది. నివారణ చర్యలు చేపట్టి బ్రిడ్జి పై ఇక ఆత్మహత్యలు జరగకండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. మరో వారం రోజుల్లో కేబుల్ బ్రిడ్జిపై పటిష్ట చర్యల దిశగా అడుగులు వేస్తున్నారు పోలీసులు. పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఎలాంటి ఫలితాలు ఇస్తాయో చూడాల్సి ఉంది.



## అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి: ఏఐటీయూసీ డిమాండ్



నూజివీడు, జూలై 24, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నూజివీడు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతన చట్టం ప్రకారం 26,000 రూపాయల జీతం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ అమలకు అంగన్వాడీలకు టీఏ, డీఏలు రెగ్యులర్ గా చెల్లించాలని, అంగన్వాడీలకు రకరకాల యాప్లను తీసుకువచ్చి వారి మీద పనిభారం పెంచారని, దీనిని తగ్గించాలి, అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి నిధులను రాష్ట్ర ప్రభుత్వం పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెట్ సౌకర్యం ఫోన్లకు అందుబాటులో లేకపోవడంలో అంగన్వాడీలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, అందుకని ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, పేస్ యాప్ ను రద్దు చేయాలన్నారు. పర్యవేక్షణ పేరుతో వేధింపులను ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల వరకు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి, సీనియార్టీ ప్రకారం వేతనాలను ఇవ్వాలన్నారు. సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితిని తొలగించి, హెల్పర్ల ప్రమోషన్ కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ప్రమోషన్ లల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రొంపిచర్ల క్రిస్టియనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం తనిఖీ చేసిన ఎస్ఐ చంటి బాబు



ఆగిరిపల్లి, జులై 24 ,ప్రజా పాలన (ప్రతినిధి): ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు, నూజివీడు డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, నూజివీడు రూరల్ సీఐ అంకబాబు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆగిరిపల్లి ఎస్సై నంబూరి చంటిబాబు మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి మరియు భద్రతాపరమైన అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థినిలతో వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, బాలికలకు హాస్టల్ నందు గాని, స్కూల్ నందు కానీ ఎటువంటి ఇబ్బంది ఉన్నా, వెంటనే మహిళా పోలీసులకు కానీ, పోలీస్ స్టేషన్ కు గాని తెలియచేయాలని తెలిపారు. పోలీస్ రక్షణ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని, బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని,మంచి ఉద్యోగాలు చేయాలని , కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని వివరించారు. హాస్టల్ వార్డెన్ ను అడిగి విద్యార్థులు సురక్షితమైన ప్రదేశంలోని నిద్రిస్తున్నారా లేదా అని, ఆహారం ఏ విధంగా ఉంది అని, డైనింగ్ హాల్ ఏ విధంగా ఉంది అని, అన్నిరకాల వివరాలు సేకరించారు. ఏ అవసరం వచ్చినా తనకు కాల్ చేయాలని తన ఫోన్ నంబర్ బాలికలకు ఇచ్చారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా ఎస్ఐ చంటిబాబు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తివిర్య నాయక్, మహిళా కానిస్టేబుల్, ఆగిరిపల్లి మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్వచ్ఛభారత కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలి: ఏఐటీయూసి డిమాండ్

నూజివీడు, జూలై 24, ప్రజాపాలన ప్రతినిధి: స్వచ్ఛభారత కార్మికుల



సమస్యలు పరిష్కరించాలని నూజివీడు సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికుల 12 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 680 జి.ఓ ప్రకారం 10,000 రూపాయల జీతాలు వెంటనే అమలు చేయాలి, స్వచ్ఛభారత కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, వీరికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, వీరికి రెగ్యులర్ గా నెల నెల జీతాలు విడుదల చేయాలన్నారు. అంతే కాకుండా వారికి కావలసిన పరికరాలు అందించాలి, మెడికల్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ కార్మికులు ముల్లంగి రాంబాబు, బర్రె శ్రీను, పులిపాక తిరుపతయ్య, గోవాడ రాజు, శేఖర్, జయరాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 24, ప్రజాపాలన,: ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజసం మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి లతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కోల సుధీర్ తన భూమికి సంబంధించి ధరణిలో పట్టా భూమికి బదులుగా నేషనల్ ఖాతా అని చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత తన భర్త గ్రామ సర్పంచ్ గా పనిచేస్తున్న సమయంలో హత్యకు గురయ్యారని, అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు తాను జీవించడానికి పరిహారం కింద భూమిని కేటాయించారని, ఇట్టి భూమికి సంబంధించి తన పేరిట ప్రొసీడింగ్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూరు మండలం బోయపల్లి గ్రామానికి చెందిన ఇప్ప శ్రీనివాస్ తాను 2017లో మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్డ్ దస్తావేజు ద్వారా భూమిని కొనుగోలు చేశానని, ఇట్టి భూమికి పట్టా అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మోడ్రన్ అవేర్నెస్ సొసైటీ ప్రతినిధులు అర్చన, శ్రావణి, హారిక లు తాము ట్రాన్స్ జెండర్స్ మని, తమకు ఆసరా పెన్షన్, రెండు పడక గదుల ఇండ్లు, ప్రత్యేక ఆరోగ్యశ్రీ, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం పౌనూరు గ్రామానికి చెందిన బోయ కిష్టయ్య తన తండ్రి గోపాల్ పూర్ గ్రామ సుంకరిగా పని చేసి మృతి చెందారని, ఆ సమయంలో తన అన్న పనిని రొటేషన్ పద్ధతిన చేసుకుందాం / అందుకు తగిన డబ్బులు చెల్లిస్తానని చెప్పి ఒప్పందం చేసుకొని ఇప్పుడు మోసం చేశారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నల మండల కేంద్రంలోని ఎస్. సి. కాలనీకి చెందిన లింగంపల్లి రాజేష్ తాము గత 30 ఏళ్లుగా పట్టా పాసు పుస్తకం కలిగిన భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, అటవీ అధికారులు ఇట్టి భూమిలోకి రావద్దు, కేసులు నమోదు చేస్తామని అంటున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కె.శివనారాయణ తనకు తాండూరు మండలం మదనాపూర్ గ్రామ శివారు నందు భూమి ఉందని, ఇట్టి భూమికి నాలా మార్పిడి జరిగిందని, ధరణి వెబ్ సైట్ లో వ్యవసాయ భూమిగా చూపుతోందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆకుల సతీష్ రాజీవ్ నగర్ ప్రాంతంలో మీసేవ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తనకు మీసేవ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రాగంశెట్టి అనిత, సుద్దపల్లి కళావతి, మందమర్రి మండల కేంద్రానికి చెందిన గటికే అమృత లు తాము లక్షెట్టిపేట మండలం కొత్తూరు గ్రామ శివారులో తిప్పని భూమయ్య వద్ద నుండి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా భూమిని కొనుగోలు చేశామని, సదరు తిప్పని భూమయ్య మాకు తెలియకుండా ఇట్టి భూమిపై రుణం తీసుకున్నారని, ఈ విషయమై విచారించి తమకు నూతన పట్టా పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 75 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌పై భగ్గుమన్న పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

అధికార పక్ష సభ్యులు ఇచ్చిన నోటీసులను సాకుగా చూపి ప్రతిపక్షాల డిమాండ్‌ను రెండు సభల్లోనూ సభాధిపతులు తోసిపుచ్చారు. రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో దాడులు, పాట్నాలో ఆందోళనపై పోలీసుల దాడి, చత్తీస్‌గఢ్‌లో నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు, రాజస్థానాలో శాంతి భద్రతలపై బిజెపి ఎంపీలు ఇచ్చిన 11 నోటీసులు తన పరిశీలనలో ఉన్నందున మణిపూర్ హింసపై సిపిఎం ఎంపి వి శివదాసన్ ఇచ్చిన నోటీస్‌ను తిరస్కరిస్తున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. రూల్ 267 కింద 27 నోటీసులు తన వద్దకు వచ్చాయని, మల్లికార్జున ఖర్గే, జాన్ బ్రిట్టాస్, ఎడి సింగ్ వంటి నోటీసులు ఇచ్చిన ఎంపిల పేర్లను చదువుతున్న సందర్భంలో టిఎంసి ఎంపి డెరిక్ ఓబ్రెయిన్ జోక్యం చేసుకుని బిజెపి ఎంపీల పేర్లను పార్టీ పేరుతో సహా చదివారు, ప్రతిపక్ష ఎంపిల పేర్లు చదివేటప్పుడు మాత్రం పార్టీ పేరును ఎందుకు జోడించటం లేదని ప్రశ్నించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలంతా డెరిక్ ఓబ్రెయిన్‌కు మద్దతుగా నిలిచారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ధన్‌ఖర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు తొలుత వాయిదా వేశారు. ఆ తరువాత సభ తిరిగి సమావేశం కాగానే ఆందోళన కొనసాగించిన ఆప్ రాజ్యసభ పక్షనేత సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ సభా నాయకుడు, కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ తీర్మానం ప్రవేశపెట్టగా, జగదీప్ ధన్‌ఖర్ దీనిని మూజువాణి ఓటుతో ఆమోదించారు. సమావేశాలు జరిగే అన్ని రోజులూ సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించి, సభను మళ్లీ వాయిదా వేశారు. మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభమైన 27 సెకెన్లలో సభ మళ్లీ వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో సంజయ్ సింగ్‌ను సభ నుంచి వెళ్లిపోవాలని డిప్యూటీ ఛైర్మన్ నారాయణ్ సింగ్ కోరారు. ఆయన వెళ్లకపోయేసరికి సభను మంగళవారానికి వాయిదా వేశారు.

**లోక్‌సభలో ప్రతిష్టంభన**

లోక్‌సభ ప్రారంభం కాగానే మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ సభలో సమాధానం ఇవ్వాలని సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరి డిమాండ్ చేశారు. ఆయనకు మద్దతుగా ప్రతిపక్ష పార్టీల ఎంపిలు తమ స్థానాల్లోంచి లేచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హెూరెత్తించారు. దీనిపై స్పీకరు ఓంబిర్లా స్పందిస్తూ.. దీనిపై ప్రభుత్వం సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, కేంద్రం తరపున ఎవరు సమాధానమివ్వాలో మీరు ఆదేశించలేరని అన్నారు. ఇదే సమయంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అయినప్పటికీ సభ్యులు వెనక్కి తగ్గకపోగా మరింత తీవ్రస్వరంతో నినాదాలు చేశారు. ఇండియా ఫర్ మణిపూర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. సభ్యుల నినాదాల మధ్యే ప్రశ్నోత్తరాలను స్పీకరు చేపట్టారు. అనంతరం కొద్దిసేపటికే సభ 12 గంటలకు వాయిదా పడింది. అనంతర ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే డిఎన్ఎ టెక్నాలజీ రెగ్యులేషన్ బిల్లును కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఉపసంహరించుకున్నారు. కేంద్ర మంత్రి మనుసుఖ్ మాండవీయా నేషనల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కమిషన్ బిల్లు, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లు, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం ప్యానెల్ స్పీకర్ రాజేంద్ర అగర్వాల్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభ నిమిషంలోనే మధ్యాహ్నం 2:30 గంటలకు వాయిదా పడింది. అనంతరం ప్రారంభమైన సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడేందుకు స్పీకరు ఓం బిర్లా అవకాశం ఇచ్చారు. మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చ సజావుగా జరిగేలా సహకరించాలని ప్రతిపక్షాలకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు. 'మణిపూర్ అంశంపై చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతిపక్షాలు చర్చకు ఎందుకు సుముఖంగా లేరో అర్థం కావడం లేదు. ముందు సభలో చర్చను జరగనీయండి. అత్యంత సున్నితమైన ఈ అంశంలో వాస్తవం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది' అని అమిత్‌షా అన్నారు. మణిపూర్‌లో హింసాకాండపై పార్లమెంటులో ప్రతిష్టంభనపై ఓం బిర్లాను కలుసుకున్న అనంతరం అమిత్ షా ఈ ప్రకటన చేశారు.

**గాంధీ విగ్రహం వద్ద ఆందోళన**

మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేశాయి. 'మణిపూర్ కోసం భారత్, సేవ్ మణిపూర్, సేవ్ మణిపూర్ ఉమెన్స్, మణిపూర్‌పై ప్రధాన మంత్రి ప్రకటన చేయాలని ఇండియా డిమాండ్ చేస్తుంది' అని రాసి ఉన్న ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని ఎంపిలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. 'పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రధాన మంత్రి సభ వెలుపల ప్రకటన చేయడం సిగ్గుచేటు. మణిపూర్ హింసపై పార్లమెంటు లోపల సమగ్ర ప్రకటన చేయడం ఆయన బాధ్యత' అని అన్నారు. మణిపూర్‌లో పరిస్థితిపై ప్రధాని ప్రకటన చేయాలని రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకరును అభ్యర్థిస్తున్నామన్నారు. ఇదే సమయంలో 'రూల్ 267 కింద చర్చ జరగాలని మేము కోరుకుంటున్నాం. కానీ మోడీ ప్రభుత్వం రూల్ 176 కింద అరగంట పాటు స్వల్పకాలిక చర్చను కోరుతోంది. మేము రూల్ 267 ప్రకారం ఓటింగ్ కూడా ఉండాలనుకుంటున్నాం' అని పేర్కొన్నారు. మణిపూర్‌పై రాజ్యాంగ బాధ్యత, జవాబుదారీతనం నుండి మోడీ ప్రభుత్వం, బిజెపి పారిపోలేవని ఖర్గే అన్నారు. 'మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం. 140 కోట్ల మంది ప్రజల నాయకుడు ప్రజా ప్రతినిధులు కూర్చునే పార్లమెంటులో ప్రకటన చేయాలి' అని డిమాండ్ చేశారు. ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే మాట్లాడుతూ.. 'ఇది మహిళలకు సంబంధించినది. రాష్ట్రాల మధ్య పోటీ కాదు. ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటివి జరగడం తప్పు' అని అన్నారు. మణిపూర్ గురించి అంతర్జాతీయంగా చర్చ జరుగుతున్నా.. మన దేశంలో చర్చ లేదని, ఇంతకంటే ఏం చెప్పను.. ఇది సిగ్గుచేటని ఎస్‌పి ఎంపి జయా బచ్చన్ అన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన వీఆర్ఏ వెంకటేశ్వర్లు

**శుభాకాంక్షలు తెలిపిన రావినూతల మాజీ సర్పంచ్ షేక్ వజీర్**



బోనకల్, జులై 24 ప్రజా పాలన ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాల్లో వీఆర్ఏలుగా అతి తక్కువ జీతంతో ప్రజలకు పలు సేవలందించిన వీఆర్ఏలను సోమవారం తెలంగాణ ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ జీవో తీసుకున్న నేపథ్యంలో మండల పరిధిలోని రావినూతల గ్రామ వీఆర్ఏగా పనిచేస్తున్న మరీదు వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతిని పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లుకు రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ షేక్ వజీర్ శుభాకాంక్షలు తెలిపారు. మరీదు వెంకటేశ్వర్లు వృత్తిపరంగా మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు.

## 517 అడుగులకు పడిపోయిన సాగర్ నీటిమట్టం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా సాగు చేపట్టాలని రైతులకు సూచించినా.. నాగార్జునసాగర్ జలాశయంలో నీటి నిల్వలు లేకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు నీటి విడుదల ప్రతి సంవత్సరం ఆలస్యం అవుతూనే ఉంది. వాస్తవానికి నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఏటా జూన్ 15వ తేదీ నుంచి ఖరీఫ్ పంటకు నీరు ఇవ్వాలని గెజిట్‌లో సైతం ఉంది. కానీ కొన్నేళ్లుగా జులై 15 లేదా ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో నీటి విడుదల జరుగుతుంది.దీనివల్ల ఆయకట్టు ప్రాంతంలో పంటల దిగుబడి తగ్గిపోవడంతో పాటు నీరు ఇస్తారా లేదా అన్న ఆలోచనల్లో అన్నదాతలు కాలం వెళ్లదీస్తున్నారు. కృష్ణా నదికి ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలలో వరదలు వచ్చే అవకాశం ఉంటుంది. నాగార్జునసాగర్‌లో ప్రతి సంవత్సరం 530 అడుగుల వరకు నీటి నిల్వలు ఉండాలని స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రస్తుతాధికారులు దీనిని ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. 530 అడుగుల నీటి నిల్వలు వరదలు వచ్చేంతవరకు ఈ నీటిని ఉపయోగించుకుంటూ తర్వాత వచ్చే వరద నీటితో పంటలు పండించుకోవలనే ఉద్దేశంతో నిబంధనలను పొందుపరిచారు. కానీ పలు కారణాలతో ప్రభుత్వాలు నీటిని అధికంగా వినియోగించుకుంటున్నారు. దీంతో శ్రీశైలం నాగార్జునసాగర్ జలశాయాల్లో కనీస నీటి నిల్వలు లేకుండాపోతున్నాయి. కరీఫ్ పంటకు ప్రారంభంలో నీరు అందని పరిస్థితి ఏర్పడుతోంది. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి నెలకొంటున్నా.. ప్రభుత్వం కానీ, అధికారులు కానీ సర్దుబాటు చర్యలు ఎంత మాత్రం చేపట్టడం లేదు. కనీసం ఆగస్టు ఒకటో తేదీలోగా కాలువలకు నీరు ఇవ్వగలిగితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఒకరు ఆంధ్రప్రభకు తెలిపారు. దీని ద్వారా అధిక దిగుబడి సాధించటంతో పాటు రెండో పంటగా ఆరుతడి పంటలు సాగు చేసుకునే అవకాశాలు అధికంగా ఉంటాయని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్ కుమార్



చేవెళ్ల జులై 24, (ప్రజా పాలన ): చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభు త్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎఫ్ ఐ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమా వేశం ఎన్ ఎఫ్ ఐ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యాసంస్థలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండాగాలికి వదిలేసారని అన్నారు.వసతి గృహాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని,అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైతుందని విద్య అభివృద్ధి, నిధులు కేటాయించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలలో 24,000 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని వాటినివేంటనే భర్తీ చేయలేదని, పాఠ్యపుస్తకాలు లేకుండా, టీచర్లు లేకుండ ఎలా చదువుఎలా సాగుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అధిక ప్రార్ధన నుంచి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యుడు ఏసు, విగ్నేష్ ఎస్ఎఫ్ఐ నాయకులు , సమీర్, వెంకటేష్, శ్రీనివాస్, విజయ్, నవీన్ కుమార్, నితీష్, సాయి , తదితరులు పాల్గొన్నారు..

# ఫలాహారం బండి ఊరేగింపు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్లో బోనాల పండుగ సందర్భంగా పలు ఫలాహార బండి ఊరేగింపు వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. చిల్కానగర్ డివిజన్ కళ్యాణ్ పూరిలో భాను గౌడ్ ఆహ్వానం మేరకు గోపి లడ్డు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలాహార బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. చిల్కానగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ కాలనీలో భాను గౌడ్ ఆహ్వానం మేరకు యాకేష్ గిరి కేశవ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలాహార బండి ఊరేగింపులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి. అనంతరం అంబేద్కర్ నగర్ కాలనీవాసులు రాగిడి లక్ష్మారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోపలకల నరసింహారెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ సాయిబాబా, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బొట్టు వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, రాహుల్ గౌడ్, కరాటే రాఘవ, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, పవన్ యాదవ్, సన్నీ గౌడ్, అజయ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి కేటీఆర్

### టీఎస్. హెచ్.డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను సామాజిక మాధ్యమాల్లో తెలుసుకొని స్వయంగా తానే సమస్య పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి మంత్రి కేటీఆర్ అని టి.ఎస్. హెచ్.డి.సి చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మహిళలతో కలిసి చింతా ప్రభాకర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ కు సంగారెడ్డి జిల్లా బిఆర్ యస్ పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి మంత్రి కేటీఆర్ అని కొనియాడారు. కేటీఆర్ వందేళ్లు జీవించి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల నర్సింలు, డా.శ్రీహరి, మోహన్ నాయక్, నక్క నాగరాజు గౌడ్ , విఠల్, మదుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొందుర్గు మండల కేంద్రంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



కొందుర్గు :తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ పట్టణ పురపాలక శాఖ మత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామ రావు పుట్టిన రోజు సందర్భంగా కొ0దుర్గు మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో కేక్ కేటింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగ0టి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ తనకు ఉన్నటువంటి కృషి పట్టుదల నైపుణ్యంతో ఇతర దేశాల పెట్టుబడిదారులను ఒప్పించి పెట్టుబడులను తెలంగాణకు తీసుకువచ్చిన ధీరుడు అనర్గలమైన భాషా నైపుణ్యంతో ఎన్నో పరిశ్రమలు తెచ్చి నిరోద్యుగులకు ఉద్యోగ అవకాశాలు అందించి, పట్టణాలను ఆధునీకరించి తెలంగాణ ఎంతో అభివృద్ధి చేస్తూన్న కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమారుడు ఎది ర రామకృష్ణ,దర్గా రామచంద్రయ్య, సర్పంచులు నర్సింహ రెడ్డి, కావలి యాదయ్య, రామ్ రెడ్డి, లింగం గౌడ్, గూడెం భీమయ్య, గోపాల్ నాయక్, ఆకుల మానయ్య, భీమారం మానయ్యా,శ్రీకాంత్ గౌడ్, చెంద్ర శేకర్, తీగల పల్లి గోపాల్, సత్యం, యాదయ్య, మహేష్, లక్ష్మణ్ నాయక్, యాదయ్య, సచిన్ , సాయి, సంజీవరెడ్డి,యాదయ్య, బి నర్సింహులు, చెన్నయ్య, వెంకటేష్, తెలంగాణ రమేష్, నారయణ రెడ్డి, శేకర్, కృష్ణయ్య, ఆనంద్ మొదలవారు ఉన్నారులి...

# ఉప్పల్లో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రింగ్ రోడ్లో తెలంగాణ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసిమాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో తన మార్క్ చూపిస్తూ అలాగే దేశం హర్షించే నేతగా జననీరాజనలు అందుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షులుగా విజయం సాధిస్తున్న కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ రాష్ట్రానికి నాయకత్వం వహిస్తూ ముఖ్యమంత్రిగా ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆయన ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, స్వర్ణరాజ్, మాజీ కార్పొరేటర్లు గంథం జోత్స్నా నాగేశ్వరావు,గోల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు మేకల హన్మంత్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, సదానంద్ ,శ్రీనివాస్ రెడ్డి,. పాల్వాయి మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్,తూట్ నరసింహ,ఆలే రమేష్,శంకర్ అన్న,మధు ముత్యాల,రఘు గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి,స్వామి,రవి,నందు, మల్లేష్ ,అద్విత్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం



మేడిపల్లి, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి వర్యులు తండ్రికి తగ్గ తనయుడు..యూత్ ఐకాన్, యంగ్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ లో ఘనంగా నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం హెల్మెట్లు పంపిణీ చేశారు. మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా హంగు ఆర్భాటాలు వద్దు సేవా కార్యక్రమాలు ముద్దు అని మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో కార్యక్రమంలో భాగంగా రక్తదానం శిబిరం మరియు హెల్మెట్ల పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి,వేముల మరయ్య, పల్ల కిరణ్ కుమార్ రెడ్డి, తండా వాసుదేవ్ గౌడ్, కుంటి కృష్ణ, శీతల విజయ కుమార్, రంగు ప్రసాద్ గౌడ్,పాండు, రామాంజనేయులు , మురళి, శ్రావణ్, శ్రీనివాస్,రవి, బసిత్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డైనమిక్ లీడర్ మంత్రి కేటీఆర్

### డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర మంత్రి కేటీఆర్ డైనమిక్ లీడర్, తండ్రికి తగ్గ తనయుడు యూత్ ఐకాన్ అని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని ఐబీలో ఘనంగా నిర్వహించారు. పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం తో పాటు తెలంగాణ ఉద్యమకారులు బీరయ్య యాదవ్, కొండాపూర్ మండల ఎంపీపీ మనోజ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకురాలు మందుల వరలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు నగేష్, బిక్షపతి, ప్రేమానందం, ప్రతాప్ రెడ్డి మరియు పీఎంకే యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామంలో నూతన ప్రాథమిక పాఠశాలను వెంటనే మంజూరు చేయాలి



కొందుర్గు :మండలం రామచంద్రపురం గ్రామంలో పూర్తిగా శిథిలావస్థలోకి చేరుకున్న ప్రాథమిక పాఠశాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంజిరెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు.వర్షాకాలంలో విద్యార్థులందరూ భయం భయంగా గడుపుతున్నారని,అధ్యాపకులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని,బాలికలకు కనీస సౌకర్యాలు లేవని ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో పాఠశాల ఉందని బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు.కేజీ టు పీజీ విద్య అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంబడే విద్యా వ్యవస్థను మొత్తం నిర్వీర్యం చేస్తూ బడుగు బలహీనవర్గాలు చదివే పాఠశాలల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో ఉందని త్వరలో మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శిస్తామని అన్ని పాఠశాలలో కనీస వసతులు ఏర్పాటు చేసే వరకు యువజన కాంగ్రెస్ తరపున పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింలు గౌసబి, నజీర్ ఈశ్వరయ్య యాదయ్య బురాన్ మైబెల్లి హమీద్ సద్దాం ఇమ్రాన్ పాఠశాల విద్యార్థులు అధ్యాపకులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

### 19వ రోజు సమ్మెలో చెవిలో పూలు పెట్టుకుని నిరసన



ఆసిఫాబాద్ జిల్లా జూలై 24 (ప్రజాపాలన,ప్రతినిధి) : గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని, కలెక్టరేట్ ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. 5 రోజులుగా కురుస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, 10 లక్షల ఇన్సూరెన్స్, తదితర డిమాండ్లు పరిష్కరించాలని, సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. సమస్య పరిష్కరించకపోతే మరింత ఉధృతంగా సమ్మెను చేస్తామని, లేనియెడల రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నేటి సమ్మెలో మాట్ల రాజు, మహేశ్వర్, నాగేష్, సమ్మయ్య సాబీర్, సుగుణ భాయ్ కార్మికులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**మంగళవారం 25, జులై 2023**

# ప్రజాస్వామ్య ప్రగతికి వేదికవ్వాలి

ప్రజల బతుకుల్లో వెలుగులు నింపే దేవాలయం లాంటిది పార్లమెంటు. ఒక రకంగా దేశానికి గుండెకాయ వంటిది, కోట్లాది ప్రజల తలరాతలు మార్చే చట్టసభ. కేంద్ర ప్రభుత్వం సర్వ హంగులతో నూతన పార్లమెంట్ భవనాన్ని నిర్మించింది. కోట్లతో నిర్మించినంత మాత్రాన దానికి గుర్తింపు రాదు. ప్రజా సమస్యలు, ప్రజల అభివృద్ధి కోసం అంతే గుణాత్మకమైన నిర్ణయాలు జరిగితేనే దానికి విలువ. ప్రజల మేలుకోరే నిర్ణయాలు తీసుకునేలా పార్లమెంట్ ప్రజా వేదిక కావాలి. పార్టీలు, ప్రాంతాలకతీతంగా దేశ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసినప్పుడే పార్లమెంట్‌కు గౌరవం.కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బీజేపీ తమ చేతుల్లో అధికారం ఉన్నదని అనేక సందర్భాల్లో సామాన్యుల జీవితాలతో ఆటలాడుకునే నిర్ణయాలు తీసుకున్నది. నోట్లరద్దు వంటి అనేక అర్ధరాత్రి నిర్ణయాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. కొన్ని ఇతర బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత తిరిగి రద్దుచేసిన సంఘటనలెన్నో ఉన్నాయి. రైతు నల్లచట్టాలు తెచ్చి.. రైతుల ఆందోళనతో ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రధాని మోదీ మోదీ స్వయంగా ప్రకటించారు. అంటే అవి ఉద్దేశపూర్వక సంస్కరణలేనని అర్థం చేసుకోవచ్చు. ప్రజలు వ్యతిరేకించే బిల్లులను ఆమోదిస్తూ%ా% ప్రజలు డిమాండ్ చేసే బిల్లులు మాత్రం పార్లమెంటులో ఆమోదం పొందటం లేదు. దేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, బీసీల జనగణన, ఎస్సీ వర్గీకరణ డిమాండ్లు ఏండ్ల తరబడి ఉన్నప్పటికీ అవి పార్లమెంటులో చర్చకు కూడా నోచుకోకపోవడం బాధాకరమైన విషయం. దేశంలో ప్రశ్నించే గొంతులపై కత్తి పెట్టినట్లు.. ఈడీ, సీబీఐ లాంటి సంస్థలతో ఓ వైపు దాడులు చేస్తూ కేంద్రం కుట్రలకు పాల్పడుతున్నది. మాట్లాడితే ధర్మం అంటూ.. అవినీతి లేని రాజ్యం అని చెప్పే బీజేపీ రోజురోజుకు దిగజారుడు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నది. ఇది అనేక సంఘటనల్లో స్పష్టమైంది. అధికార దాహంతో సామాన్యులపై బీజేపీ చేస్తున్న కుట్రలు తీవ్రమవుతున్నాయి.దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లలో సబ్సిడీలు ఇస్తూ అదానీ, అంబానీలకు అండగా నిలుస్తున్నది. ఆకలితో అలమటించే వర్గాలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సిందిపోయి, రాజకీయ ఎదుగుదల కోసం సంపన్నులకు అండగా నిలుస్తున్నది. దోషులు, అవినీతిపరులకు బీజేపీ కండువాలు కప్పి వారిని పుణ్యాత్ములుగా ప్రచారం చేస్తున్నది. అవినీతిపరులు, దోషులు, బ్యాంకు దోపిడీదారులను తమ దోస్తులుగా చేసుకొని మత విద్వేషాలతో అధికారంలోకి రావాలని చూస్తున్నది. ఆ కుట్రలను యావత్తు ప్రజానీకం గుర్తించాల్సిన అవసరం ఉన్నది. బీజేపీ మాటల్లో ధర్మాన్ని వల్లె వేస్తూ ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది. సుమారు 16 లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలున్నాయని గతంలో జరిగిన పార్లమెంటు సమావేశాల సాక్షిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ కొలువులను భర్తీచేయడంలో మాత్రం కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నది. కేంద్ర కొలువులకు సంబంధించిన వివిధ పరీక్షలను ఆయా ప్రాంతీయ భాషల ఆధారంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనతో వివిధ పోటీ పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో నిర్వహించడానికి కేంద్రం సిద్ధమైంది. దీనివల్ల కేంద్ర కొలువుల్లో తెలంగాణ వారు సత్తా చాటే అవకాశాలున్నాయి.భారత ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన క్రీడాకారుల పట్ల లైంగిక వేధింపులను నిరసిస్తూ ఢిల్లీ నడిబొడ్డున ఆందోళనకు దిగితే కేంద్రం పట్టించుకున్న పాపాన పోలేదు. రెజ్లర్లను వేధించిన ఫెడరేషన్ చైర్మన్, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రెజ్లర్ల పట్ల మానవత్వాన్ని చూపకపోవడం దురదృష్టకరం. పార్లమెంటు ప్రారంభోత్సవ సమయంలో కూడా వారు ఆవేదనతో, ఆందోళనకు దిగారు. కానీ సమస్యను పరిష్కరించాల్సింది పోయి వారిని ఈడ్చుకువెళ్లి అరెస్టు చేశారు.ఏదేమైనా అన్ని హంగులతో, అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన పార్లమెంటులో భవిష్యత్తులో దేశాభివృద్ధికి అద్దంపట్టే నిర్ణయాలు జరగాలి. అంతేకానీ గతంలో మాదిరిగా ప్రజలకు భారంగా మారే సంస్కరణలు తెచ్చి వారిని ఇబ్బందులకు గురిచేయవద్దు. పార్లమెంట్ చేసే చట్టాలు ప్రజల తలరాతలు మార్చేలా ఉండాలే తప్ప, ఏకపక్షంగా ఉంటే ప్రజల బతుకులు మారవు. ఇప్పటికైనా ఆడంబరపు సంస్కరణలు కాకుండా, ప్రజా సంక్షేమానికి నూతన పార్లమెంటు వేదిక కావాలి. పార్లమెంట్ భవనం మానవత్వపు నిలయమై కోట్లాది ప్రజలకు అండగా నిలవాలి. కొత్త పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని దేశంలోని మెజారిటీ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆ దిశగా కేంద్రం నిర్ణయం తీసుకొని సామాన్య జనానికి సైతం పార్లమెంట్ అంటే తమ తలరాతను మార్చే నిర్ణయాధికార వేదిక అనే నమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించాలి. అప్పుడే పార్లమెంట్‌కైనా, అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికైనా గౌరవం. ఆ భరోసాను భారతదేశ పరిపాలనా సౌధంగా పార్లమెంట్ భవనం నిలవాలని ఆశిద్దాం. అలాంటి ప్రభుత్వాన్ని ఎన్నుకొనేలా ఆచరణలో చేసి చూపెడుదాం.

# కుటిల రాజకీయాలతోనే మణిపూర్ మంటలు

బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని గర్జించినవారు తమ అనుంగు ముఖ్యమంత్రిని మాత్రం ముట్టుకోరు, రాజీనామాకు ఆదేశించరు. మే 4న జరిగిన ఈ దారుణంపై మే 14న ఎఫ్ఐఆర్ నమోదైతే ఇంతకాలం ఏ గుడ్డి గుర్రానికి పళ్లు తోముతున్నారని నిలదీయరు. ఇవన్నీ చేయకపోవడం ఒకటి, ఈ వీడియో ఇంతకాలం తర్వాత ఇప్పుడే రావడంలో కుట్ర వుందని ఆరోపిస్తారు. గతంలో జరిగిన మరికొన్ని అఘాయిత్యాలతో పోటీ పెట్టి మాట్లాడతారు. చర్చలు జరిపిస్తారు, వ్యాసాలు రాయిస్తారు. జరిగిందాన్ని కప్పిపుచ్చడానికి, తీవ్రత తగ్గించడానికి సకల శక్తియుక్తులూ వెచ్చిస్తారు. అందుకే ఇది డబుల్ హిపోక్రసీ. రెట్టింపు వంచన.ఘనమైన మోడీ గారికి ఈ సమస్య పట్టించుకోవాలనే ఆలోచనే లేకుండా పోయింది. ప్రతిపక్షాలు ఆందోళన, ఆగ్రహం వెలిబుచ్చుతున్నా చీమ కుట్టినట్టు లేకపోయింది. మణిపూర్ నుంచి బిజెపి తరపున రెండు ప్రతినిధి బృందాలు, ప్రతిపక్షాల తరపున ఒక బృందం ఆయనను కలుసుకోవడానికి ఢిల్లీలో నిరీక్షిస్తుంటే ఆయన మాత్రం అమెరికాలో భుజకీర్తులందుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలలోనూ యూరోపియన్ పార్లమెంటులోనూ మణిపూర్ పరిస్థితిపై తీర్మానాలు చేస్తుంటే పట్టించుకోలేదు సరికదా చర్చ కూడా చేయకుండా మన పార్లమెంటును వాయిదా వేయించారు ! కనుక మణిపూర్ పుత్రికలంటూ ఆయన మాట్లాడటాన్ని మొసలి కన్నీరు కన్నా మోడీ కన్నీరు అంటే చాలదా ? ఇటీవలి చరిత్రలో ఎన్నడూ లేనంతగా మణిపూర్ దురంతం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కార్ వాషింగ్ వర్క్‌షాప్‌లో పని చేసుకుని బతికే ఇద్దరు ఆదివాసి యువతులను వివస్త్రలను చేసి వెంటాడి మానప్రాణాలు బలిగొంటున్న బీభత్స దృశ్యం జాతిని కలచివేసింది. ఘోరకలి జరిగాక రెండున్నర నెలలకు ఈ వీడియోలు బయిటకు వచ్చినా ఇంత ఆగ్రహావేదనలు ప్రజ్వరిల్లాయంటే జరిగింది ఎంత దారుణమో, వాస్తవ పరిస్థితి మరెంత ఘాతుకంగా వుందోననే సందేహం ప్రతివారిలో కలిగింది. దానికదే విషయం బహిర్గతమయ్యే వరకూ తెలియనట్టే ప్రవర్తిస్తున్న డబుల్ డబ్బా పాలకులకు ఘోర పరాభవం ఎదురైంది. మొన్ననే ఎన్‌డిఎ విస్తృత సమావేశంలో గజమాల వేయించుకుని సూక్తులు వినిపించిన విశ్వగురు ప్రధాని మోడీ బోనులో నిలబడాల్సి వచ్చింది. అయితే అలాంటి పరాభవాలు పట్టించుకునే ఘటం కాదు గనక పార్లమెంటు సమావేశాల సందర్భంగా చేసిన అనివార్య వ్యాఖ్యలలో ఆయన ఈ తప్పుకు దేశంలోని వంద కోట్లమంది ప్రజలదీ బాధ్యత అన్నట్టు మాట్లాడేశారు. దేశం, సమాజం సిగ్గుపడాలన్నారు. విశ్వగురుగా గజమాల వేయించుకోవడానికి నమో నమో కీర్తనలతో ఊరేగడానికి తాను, అమానుషానికి మాత్రం అందరిదీ బాధ్యత! ఇంతకన్నా విడ్డూరమైన, విపరీతమైన విషయం మరోటి వుంటుందా? కాని బిజెపి మోడీ పాలనల్లో అదే భారతీయ వాస్తవం.

**చర్చకే దిక్కు లేదు, చర్య ఎక్కడ**

మణిపూర్ లోనూ ఢిల్లీ లోనూ పాలించేది అక్షరాలా వారు చెప్పే డబుల్ ఇంజన్ సర్కార్. ఆపైన ఈశాన్య రాష్ట్రాలకు బిజెపి తరపున బాధ్యుడూ, మంత్రిగా ఈ శాఖకు బాధ్యుడు కూడా తన కుడి భుజమైన హోంమంత్రి అమిత్‌షా నే. మణిపూర్ పాలకుడైన బీరేన్ సింగ్ సరేసరి. అయినాసరే దేశ ప్రజలు వంద కోట్ల మంది సిగ్గు పడాలిగాని ఈ ఇద్దరు ముగ్గురు మనుషులు ఈషణ్మాత్రం సిగ్గుపడినట్టు కనిపించరు. తమకు నచ్చని రాష్ట్రాలలో చీమ చిటుక్కుమంటే ట్వీట్లు పెట్టి ఫీట్లు చేసే సంఘ పరివార్ పెద్దలెవరూ స్పందించరు. నూతన పార్లమెంటు భవనం ముందు ఈ ఘోర వార్తపై స్పందిస్తూ మణిపూర్ పుత్రికలకు జరిగిన ఘోరం పట్ల ప్రతివారూ విచారిస్తున్నారని, కారకులెవరైనా వదలిపెట్టే ప్రసక్తి లేదని గంభీర ప్రకటన చేసిన ప్రధాని ఆ సభలోనే ఈ సమస్యపై చర్చకు హాజరు కారు. సమగ్ర చర్చ కాకుండా స్వల్ప వ్యవధితో సరిపెడతామంటారు. బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని గర్జించినవారు




తమ అనుంగు ముఖ్యమంత్రిని మాత్రం ముట్టుకోరు, రాజీనామాకు ఆదేశించరు. మే 4న జరిగిన ఈ దారుణంపై మే 14న ఎఫ్ఐఆర్ నమోదైతే ఇంతకాలం ఏ గుడ్డి గుర్రానికి పళ్లు తోముతున్నారని నిలదీయరు. ఇవన్నీ చేయకపోవడం ఒకటి, ఈ వీడియో ఇంతకాలం తర్వాత ఇప్పుడే రావడంలో కుట్ర వుందని ఆరోపిస్తారు. గతంలో జరిగిన మరికొన్ని అఘాయిత్యాలతో పోటీ పెట్టి మాట్లాడతారు. చర్చలు జరిపిస్తారు, వ్యాసాలు రాయిస్తారు. జరిగిందాన్ని కప్పిపుచ్చడానికి, తీవ్రత తగ్గించడానికి సకల శక్తియుక్తులూ వెచ్చిస్తారు. అందుకే ఇది డబుల్ హిపోక్రసీ. రెట్టింపు వంచన. టెలిగ్రాఫ్ పత్రిక 79 మొసళ్ల కార్టూన్ వేసి ఆ పైన మోడీ విచారాన్ని పెట్టింది. ఎందుకంటే నవ వర్ష నమో పాలన తర్వాత వీటికి తేలిగ్గా లోబడిపోయే స్థితిలో దేశ ప్రజలు లేరు.

**కాషాయ వ్యూహాల కరాళ ఫలితమే**

ఈశాన్య రాష్ట్రాలు కూడా తమ ప్రాబల్యంలోకి రావడం మోడీ మహత్తులలో ఒకటని చెప్పుకునే బిజెపి అందుకు అనుసరించిన ఎత్తులు, జిత్తుల పర్యవసానమే ఈశాన్య జ్వాలలు. గుర్తు చేసుకుంటే కొంతకాలం కిందట అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య సరిహద్దు వివాదం ప్రజ్వరిల్లడం ఎవరూ మర్చిపోలేదు. నిరంతరం తన మాటలతో వివాదాలు సృష్టించే అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ విశ్వ శర్మ పరిష్కారానికి ఏమీ చేసింది లేదు ఎగదోయడం తప్ప. తర్వాత మేఘాలయ తోనూ ఇదే తరహా ఘర్షణ చెలరేగి ఆరుగురు చనిపోయారు. ఇవి అస్సాం నుంచి విడదీయబడిన రాష్ట్రాలు కావడం గుర్తుంచుకోదగింది. ఎందుకంటే 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినపుడు ఈశాన్యాన మణిపూర్, త్రిపుర మాత్రమే కేంద్రపాలిత ప్రాంతాలుగా వుండేవి. 1954లో అరుణాచల్ ప్రదేశ్, 1963లో నాగాలాండ్, 1969లో మేఘాలయ, 1972లో మిజోరాం అస్సాం నుంచి విడదీసి ఏర్పాటు చేసినవే. మొదటి నుంచి వున్న మణిపూర్, త్రిపుర 1972లో పూర్తి రాష్ట్రాలయ్యాయి. ఈశాన్య ప్రాంతం నేరుగా బ్రిటిష్ వారి పాలనలో ఎన్నడూ లేదు. వారు కావాలనే చైనాకూ తమకూ మధ్య ఒక విడుపు లాగా దాన్ని అట్టిపెట్టారు. అక్కడ అనేక జాతులు, ఉపజాతుల గిరిజనులు ఆదివాసులు జీవించేవారు. నాగా, కుకీ, మిసో తదితర తెగలు ఉపజాతులు అలాంటివే. గిరిజనులలో క్రైస్తవ మిషనరీల ప్రభావం కూడా ఎక్కువే. మణిపూర్ మైదాన ప్రాంతాలలో మైతేయిలు వుంటారు. కుకీలు మూలవాసులైనప్పటికీ రాజకీయ వ్యవస్థలో మైతేయిల ప్రాబల్యమే ఎక్కువ. ఈ చిన్న రాష్ట్రంలో మొత్తం 36 తెగలు, ఉపజాతుల వారు వుంటారంటే సమస్య అర్థమవుతుంది. మైతేయిలు ఇంఫాల్ లోయలో వుంటూ హిందూ మతాన్ని సనామహి అనే స్థానిక విశ్వాసాలను ఆచరిస్తారు. కుకీలు, నాగాలు అత్యధికంగా క్రైస్తవ మతానుయాయులు. ఈ తెగలు, ఉపజాతుల మధ్య స్వార్థ రాజకీయ శక్తులు పట్టించుకోని కేంద్రం కారణంగా నిరంతర ఘర్షణలు, తిరుగుబాట్లు జరుగుతూ వచ్చాయి. అందులో నాగా, కుకీల తగాదాలు ప్రధానమైనవి. 2017లో బిజెపి అధికారంలోకి రావడంతో ఆరెస్సెస్ రంగంలోకి దిగి హిందూ విశ్వాసాలు గల మైతేయిలను క్రైస్తవాన్ని అనుసరించే కుకీలకు వ్యతిరేకంగా కూడగట్టింది. దాంతో ఇది మత వివాదంలా కూడా మారిపోయింది.

**ఎఫ్ఐఆర్ తెలియదా ?**

పొరుగునే వున్న మయన్మార్‌లో 2021లో సైనిక నియంతృత్వం అధికారం కైవశం చేసుకున్నాక దాడి తట్టుకోలేక వేలాది మంది చిన్ శరణార్థులు వచ్చిపడటంతో పరిస్థితి మరింత దిగజారింది. వీరు కూడా కుకీ లే. మిజోరాం, మణిపూర్‌ల లోని కుకీలు వారిని ఆహ్వానించి ఆశ్రయమిచ్చారు. కాని మోడీ ప్రభుత్వం వారికి ఆశ్రయం నిరాకరించి అక్రమ చొరబాటుదారులుగా ప్రకటించింది. ఇదే సమయంలో బీరేన్ సింగ్ ప్రభుత్వం రిజర్వు అడవుల నుంచి కుకీలను భారీ ఎత్తున తొలగించడం మొదలెట్టింది. అడవులలో మాదక ద్రవ్యాల పంటలను నాశనం చేసేందుకు దాడి కూడా గిరిజనులను దూరం చేసింది. కుకీలు అక్రమ చొరబాటుదారులని ప్రచారం చేసే తీవ్రవాద మైతేయి వర్గాలకు ఆరెస్సెస్ వత్తాసునిచ్చింది. అస్సాం ముఖ్యమంత్రి శర్మ, బిజెపి ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ ఆ ప్రాంతంలో పని చేస్తున్న కాలంలోనే కుకీ తీవ్రవాద సంస్థ యుకెఎల్‌ఎఫ్ (యునైటెడ్ కుకీ లిబరేషన్ ఫ్రంట్)తో సంబంధం పెట్టుకుని నిధులు సమకూర్చినట్టు తర్వాత వెల్లడైంది. ఇందుకు ప్రతిగా వారు 2017 లోనూ 2019 లోనూ బిజెపి కి ఎన్నికల్లో మద్దతునిచ్చారు. ఈ విషయం బయిటకు వచ్చాక ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు మైతేయిలలో కూడా మద్దతు లేకుండా పోయింది. తమ సమస్యలకు మూలకారణంగా భావించిన ఆయనను కుకీలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే వున్నారు. బిజెపి లోనే వున్న పదిమంది కుకీ ఎంఎల్‌ఎలు ప్రత్యేక పాలనా విభాగం కావాలని ఆందోళన మొదలెట్టారు. ఇప్పుడు మనం చూస్తున్న కల్లోలం వెనక ఇంత లోతైన నేపథ్యముందని గుర్తుంచుకోవాలి. పులి మీద పుట్రలా ఈ పరిస్థితులలో మైతేయిలను కూడా గిరిజనులుగా పరిగణించాలని మార్చి 27న మణిపూర్ హైకోర్టు తీర్పు చెప్పడం, దానికి అభ్యంతరం లేదని బీరేన్ సింగ్ హడావుడిగా ప్రకటించడంతో ఈ ఘర్షణలు పరాకాష్టకు చేరాయి. ఈ క్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోకపోగా కుటిల వ్యూహంతో మరింత రగలడానికి కారణమైనాయి. మే 4వ తేదీ మహిళలపై ఘోర కలి వీడియో జులై 20న బయిటకు వచ్చినప్పటికీ నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి పోలీసులకు ఈ విషయాలు తెలియవని కాదు. మే రెండవ వారంలోనే వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ఎఫ్ఐఆర్ నమోదు జరిగాయి. మే 29న అమిత్‌షా అక్కడ పర్యటించి వచ్చారు. ఇక ఘనమైన మోడీ గారికి ఈ సమస్య పట్టించుకోవాలనే ఆలోచనే లేకుండా పోయింది. ప్రతిపక్షాలు ఆందోళన, ఆగ్రహం వెలిబుచ్చుతున్నా చీమ కుట్టినట్టు లేకపోయింది. మణిపూర్ నుంచి బిజెపి తరపున రెండు ప్రతినిధి బృందాలు, ప్రతిపక్షాల తరపున ఒక బృందం ఆయనను కలుసుకోవడానికి ఢిల్లీలో నిరీక్షిస్తుంటే ఆయన మాత్రం అమెరికాలో భుజకీర్తులందుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలలోనూ యూరోపియన్ పార్లమెంటులోనూ మణిపూర్ పరిస్థితిపై తీర్మానాలు చేస్తుంటే పట్టించుకోలేదు సరికదా చర్చ కూడా చేయకుండా మన పార్లమెంటును వాయిదా వేయించారు! కనుక మణిపూర్ పుత్రికలంటూ ఆయన మాట్లాడటాన్ని మొసలి కన్నీరు కన్నా మోడీ కన్నీరు అంటే చాలదా ?

**జరగాల్సిందేమిటి ?**

మాట్లాడితే వీర జవాన్లు, దేశభక్తి అంటూ ఊదరగొట్టే కేంద్ర పాలకులు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికుని భార్యకు ఈ దుర్గతి పడితే స్పందించకపోవడాన్ని ఏమంటాం? మే 4 రాత్రి దుష్ట మూకలు వేల సంఖ్యలో ఆ గ్రామాన్ని చుట్టుముట్టి కుకీ కుటుంబాలను తరిమేయడమే గాక ఇద్దరు యువతుల బట్టలూడదీయించి మృగాల్లా హింసిస్తూ ఈడ్చుకు పోయారు. ఒకరి తర్వాత ఒకరు అత్యాచారానికి పాల్పడ్డారు. వాళ్లను కాపాడేందుకు వెళ్లిన వారిని చంపేశారు. రక్తసిక్తమైన శరీరంతో ఆ అభాగ్యురాళ్లు ఇద్దరినీ తీసుకుని వారు ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కు చేరుకుంటే పరిధి సమస్య వచ్చింది. దాన్ని మరో స్టేషన్‌కు బదలాయించారు. ఇంత జరిగినా ఏ చర్య తీసుకున్నది లేదు, ఇంటర్‌నెట్ సెన్సార్ వుంది గనక బయిటకు రాలేదు. ఈ లోగా మహిళా కమిషన్‌కు, ముఖ్యమంత్రికి ఫిర్యాదు వెళ్లినా స్పందన లేదు. వందల సంఖ్యలో ఇలాంటివి వస్తుంటే ఏదని చూస్తామన్నది వారి అహంకారపూరితమైన జవాబు. ఇంకా ఆ ముఖ్యమంత్రిని ముట్టుకోని కేంద్రాన్ని ఏమనాలి? ఈ విషయంలో ముందే జోక్యం చేసుకుని తీవ్రంగా ఖండించిన సిజెఐ డి.వై.చంద్రచూడ్ ప్రభుత్వం చర్య తీసుకోకుంటే తాము రంగంలోకి దిగాల్సి వస్తుందన్నారు. అత్యున్నత న్యాయమూర్తి స్పందనకూ ప్రభుత్వాధినేత స్పందనకూ తేడా కనిపిస్తూనే వుంది. వాస్తవానికి రాని స్పందనకోసం వ్యవధి ఇవ్వడం కంటే సుప్రీంకోర్టు వెంటనే రంగంలోకి దిగి చర్య తీసుకోవడం చాలా మంచిది. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తక్షణం గద్దె దిగాలి. ఇప్పటికీ బయిటకు రాని ఘోరాలు మరెన్ని వున్నాయో ప్రత్యేకంగా దర్యాప్తు చేసేందుకు ఒక కమిటీని నియమించాలి. బాధితుల రక్షణ కోసం తక్షణం కేంద్రం రంగంలోకి దిగాలి.

## మానం మంటగలిసిన దేశంలో ...

బహిరంగంగా
దేహాలను దిగంబరంగా
ఊరేగించిన ఉన్మాదుల రాజ్యమిది
విలువలు, వలువలై
ఆత్మాభిమానం అమ్ముడుబోయిన
ఆటవిక కబోదుల్లున్న
దుర్మార్గపు కాషాయ కాలమిది
నువ్వు సిగ్గుపడకు తల్లీ...
ఎక్కడ పుడితేనేం... ఎవ్వరికి పుడితేనేం...
నీ మర్మస్థలం వారికి జన్మ స్థానం

చట్టాల్ని ఏ చూరులో చుట్టారో
అర్థం కాని అయోమయం...!
అధికారం, అహంకారం
ఏ ఏసీల్లో నిదురబోయిందో అని
సామాన్యుని ఆక్రోశం...
మానం మంటగలిసిన దేశంలో
మనిషిగా ఎటు వెళ్తున్నామో
తెలియని అనిశ్చితి
పాలకులూ కళ్ళు తెరవండి



దేశ, మాన ప్రాణాలను కాపాడండి..!

మహబూబ్ బాషా చిల్లెం

## తెలంగాణ ఉద్యమకారుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ





చేవెళ్ల జూలై 24 (ప్రజాపాలన):రంగారెడ్డి జిల్లాచేవెళ్ల మండలం కేంద్రం గెస్ట్ హౌస్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుడుచేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ దేశమోళ్ల ఆంజనేయులు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ,తెలంగాణ ఉద్యమకారుల జిల్లా మీడియా కార్యదర్శి బేగరి రాజు జిల్లా నాయకులు ఆకుల నవీన్ కుమార్ సీపీఐ రామస్వామిలి లిసర్పంచ్ సామలి లిమాణిక్యం రెడ్డి,బీజేపీ అనంత్ రెడ్డిలిపాల్గొన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారులకు ఇటీవల మరణించిన గిద్దంకుల సంస్థ చైర్మన్, కవి గాయకుడు సాయి చంద్, ఘనంగా నివాళులు అర్పించి, మౌనం పాటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన చేవెళ్లలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు విజయవంతం చేయాలని, కోరారు, ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు , అనంతరం, మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు 10 కోట్ల బడ్జెట్ కేటాయించాలి చేయాలని అన్నారు, అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చి,తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులందరికీ ఉద్యోగాలలో 20'/శాతం కోట కేటాయించలని, ఉద్యమకారులందరికీ ప్రతినెల పెన్షన్ ఉచిత బస్ పాసు, ట్రైన్ పాస్ లు ఆరోగ్యకార్డు సంక్షేమ పథకాలలో డబల్ బెడ్ రూమ్ దళిత బంధు బీసీ రుణాలు కేటాయించాలని,అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాథమిక కల్పించి పదవులు కేటాయించలని,తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టు పాత్ర కీలకం వారికి ఇళ్ల స్థలాలు వారికి కేటాయించిన నిర్మించి ఇవ్వాలని అన్నారు.రాబోయే ఎన్నికలలో ఉద్యమకారులకు బి ఫామ్ కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, సతీష్, మధు సుధాన్ రెడ్డి, మాణిక్యం,రాములు, ఎండి మక్బుల్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.అధ్యక్షుడు కరికే మల్లేష్ ప్రధాన కార్యదర్శిలి గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు అనంత్ రెడ్డి సహాయ కార్యదర్శి పాండు సహాయ కార్యదర్శి బేగరి ప్రభాకర్కోశాధికారిలి బుర్ర నరసింహులు ప్రచార కార్యదర్శిలి సి హెచ్ మల్లేష్ మీడియా కార్యదర్శిలి మద్దెల శ్రీనివాస్ సంస్కృతిక కార్యదర్శిలి మలేపల్లి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు బి వెంకటేష్ గౌరవ సలహాదారులులి రామస్వామి ,సామ మాణిక్ రెడ్డి, ఎన్నుకోగా , ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి సతీష్ మసూద్ రెడ్డి మాణిక్యం రాములు ఎండి మక్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 24, ప్రజాపాలన :జిల్లాలో ఏడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం మంచిర్యాల మండల తహసిల్దార్ విన్న రాజేశ్వర్ తో కలిసి జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీర ప్రాంతం, బైపాస్ రోడ్డు, ఏ సి సి ప్రాంతాలలో ప్రవహిస్తున్న రాళ్లవాగు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల తోపాటు జిల్లాలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్థితులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఏదైనా అత్యవసర సేవల కొరకు ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



చేవెళ్ల,జూలై 24 (ప్రజా పాలన):స్వతంత్ర సమరయోధుడు నిజాం జాగిద్దాలకు ఎదురెల్లి తెలంగాణ తిరుగుబాటును వధృతం చేసిన ఉద్యమ యోధుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం చేవెళ్ల మండలకేంద్రంలోని షాబాద్ చౌరస్తాలలో ఉన్న కొండా వెంకట రంగారెడ్డి విగ్రహనికి చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... కొండ వెంకట రంగారెడ్డి స్వతంత్ర సమరయోధుడు అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి తరం రాజకీయ నాయకుడని అతని పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చిందని గుర్తు చేశారు. 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండా వెంకట రంగారెడ్డి ఉపముఖ్యమంత్రి గా పనిచేశారని తెలిపారు. నిజం పాలన నుంచి హైదరాబాద్ విముక్తి కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండా రామ్ దేవ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, శ్రీరామ్ నగర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్ రాం రెడ్డి, కుంచం శ్రీనివాస్, బర్ల కృష్ణ, విజయకుమార్, పరమేశ్వర్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, అభిలాష్ బాబు, చాకలి శ్రీనివాస్, జయసింహ, చామంతి నర్సింలు, గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ , అసెంబ్లీ విస్తారక్ నరసింహ, భాజాప శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్లో ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు







మేడిపల్లి, జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మేయర్ జక్క వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ స్మైల్లో భాగంగా 47 మంది విద్యార్థులను చదివించనున్నట్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రకటించారు. మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరిష్ ఫౌండేషన్, ఐవీవై ఫౌండేషన్, ఏజీఈఎం చర్చ్కు చెందిన 47 మంది అనాథ, నిరుపేద విద్యార్థులతో కలిసి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసిన మేయర్ మంత్రి కేటీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా 47 మంది విద్యార్థల చదవులతో పాటు పోటీ పరీక్షల కోసం రెండు సంవత్సరాల పాటు చేయూత అందించనున్నట్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్లోని పలు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేసి డివిజన్లోని నాయకులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ లాంటి ఉద్యమ నాయకుడు,ప్రజా సేవకుడు మనకు మంత్రిగా ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టమని,తెలంగాణ ఖ్యాతిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మారుమోగేలా చేసిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని, భావితరాల బంగారు భవిష్యత్తు కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని,దేశ్ కి నేత కేసీఆర్,రాష్ట్రానికి నేత కేటీఆర్ అని,తెలంగాణలోని సబండ వర్గాల దీవెనలు,ఆశీస్సులు కేటీఆర్ కు ఉంటాయని, కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ఘన విజయం సాధించి చరిత్ర సృష్టిస్తుందని మద్ది యుగంధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.శ్యాంసుందర్ జగన్నాథం మహేష్ ధనుంజయ ప్రమోద్ రెడ్డి జంగారెడ్డి యాదిరెడ్డి ప్రవీణ్ సుదర్శన్ రెడ్డి రఘురాములు వెంకట్ రెడ్డి నరసింహ శశిధర్ శంకర్ రాజు రవి స్వామి రవీందర్ కాలనీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొని కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రం నిర్లక్ష్యం.. రాష్ట్రం ఔదార్యం

**ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్**

**పనుల జాప్యం సీఎం కేసీఆర్ అసహనం**

**సీఎంకు కృజ్ఞతలు తెలిపిన మంత్రి మల్లారెడ్డి,పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



మేడిపల్లి, జూలై24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజల, వాహనాదారుల అవస్థలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఔదార్యం చాటుకుంది. ఐదు సంవత్సరాల కిందట శంకుస్థాపన చేసిన ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు పనుల జాప్యంపై, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై సీఎం కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు ఈ రోడ్డును ఆధునీకరించాల్సి ఉంటుంది. కానీ ఎలివేటెడ్ కారిడార్ పనులు మరో రెండు మూడేండ్లైనా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే మంత్రి చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం కేసీఆర్ను కలిసి ఉప్పల్, నారపల్లి రోడ్డు పరిస్థితిని వివరిస్తూ ఓ వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులతో నిమిత్తం లేకుండా, ప్రజల, వాహానాదారుల సౌకర్యార్థం కారిడార్కు రెండు వైపుల నాణ్యమైన బీటీ రోడ్డు వేయాలని ఆర్ అండ్ బీ మినిస్టర్ వేముల ప్రశాంత్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఉప్పల్, నారపల్లి మీదుగా యాదాద్రి, వరంగల్ వరకు లక్షల వాహానాలు రాకపోకలు సాగిస్తున్న రోడ్డును వెంటనే ఆధునీకరించాలని, ఎన్నినిధులు ఖర్చు అయినా సరే సాధ్యమైనంత త్వరగా బీటీ రోడ్డు వేయాలని సీఎం కేసీఆర్ మంత్రితో పాటు ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులకు సూచించారు. లక్షల మంది ప్రజల వాహానాదారుల ఇబ్బందులను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నో ఇబ్బందులున్నా.. భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించామని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని, ఐదు సంవత్సరాల కిందట మొదలు పెట్టిన పనులు నేటి వరకు 50శాతం కూడా పూర్తి చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉప్పల్, పీర్జాదిగూడ మీదుగా రాకపోకలు సాగించే వాహానాదారుల, ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కేంద్రం చేయాల్సిన పనులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్కు, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్కు మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అబద్ధాల హామీలు ఇచ్చే కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి



అసిఫాబాద్ జిల్లా జూలై 24 (ప్రజాపాలన,ప్రతినిది) : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అబద్ధాల హామీలు ఇచ్చే కేసీఆర్ ను గద్దె దింపాలని, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాక విజయ్ కుమార్ మండిపడ్డారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ ఎదుట బిజెపి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోట్నాక విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను కేసీఆర్ చేసిన మోసాలు మొత్తం బయటపడ్డాయని, ప్రజలు చైతన్యవంతులు అయ్యారని, కెసిఆర్ చేస్తున్న అవినీతి అక్రమ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. కేంద్ర పథకాలను అమలు చేసే విషయంలో కూడా అంత మేమే చేసినట్టు చెప్పుకుంటూ పోయే కెసిఆర్ ఆటలు ఇక సాగమన్నారు. నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్లో ఇస్తామని, ఇంటికో ఉద్యోగం, ప్రతి రైతుకు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఎక్కడ పోయాయని విమర్శించారు. అబద్ధపు హామీలను రాష్ట్ర ప్రజలు ఇక నమ్మలేరన్నారు. బిజెపిని అధికారంలో తెచ్చి, కెసిఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా, మండల, నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు సేర్ల మురలీధర్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సురేష్ చారి, జులై 24) : విస్మరణకు గురవుతున్న ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని,ఆసిఫాబాద్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సెర్ల మురళీధర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సెల్ల మురళిదర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 45 - 50 లక్షల జనాభాతో అతిపెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీ రాజకీయ ప్రాతినిధ్యంలో విస్మరణకు గురవుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న ముదిరాజులు, తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ కి మాత్రమే పరిమితమయ్యారన్నారు. రాష్ట్రంలో మా జనాభా కు సమానంగా ఉన్న ఎస్సీ సోదరులకు 18 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లు, రిజర్వు కాబడ్డాయని, మాకంటే తక్కువ సంఖ్యలో ఉన్న గిరిజన సోదరులకు 9 అసెంబ్లీ సీట్లు, 2 ఎంపీ సీట్లు రిజర్వ్ చేశారన్నారు. అంబేద్కర్ దళిత గిరిజన సోదరులకు రిజర్వేషన్ ఇవ్వటాన్ని మేము స్వాగతిస్తున్నామన్నారు. రాజ్యాధికారంలో లేని జాతులు విలుప్త మౌతాయి అనే విధంగా ముదిరాజులు కూడాఅంతరించిపోయే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, మేధావులు, ముదిరాజులకు తగిన రాతినిధ్యం కల్పిస్తారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ బలంగా కోరుతుందన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక ఓటరు శిబిరాలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల బ్యూరో, జూలై 24 ప్రజాపాలన,:2వ సంక్షిప్త ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2023 లో భాగంగా జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా సవరణ, మార్పులు, తొలగింపుల కొరకు 2వ సంక్షిప్త ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరంలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శిబిరాలలో ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావాలని, పోలింగ్ కేంద్రాల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాలలో జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో కనీసం 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి శిబిరాల నిర్వహణ పరిశీలించి సంబంధిత నివేదికను నిర్ణీత ఫార్మాట్లో అందించాలని తెలిపారు. ఓటరు జాబితా సంబంధించిన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## మోడీ పాలనలో మహిళలకు రక్షణ లేదు: ఐక్య విద్యార్థి సంఘాలు



మంచిర్యాల టౌన్, జూలై 24, ప్రజాపాలన: మోడీ పాలనలో మహిళలకు రక్షణ లేదని ఐక్య విద్యార్థి సంఘాలు నాయకులు అన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి,రేప్ చేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందని మణిపూర్ ఘటన చాలా బాధాకరమని ఈ ఘటనకు బాధ్యులైన వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు మణిపూర్ ఘటనపై ప్రధాని మాట్లాడకపోవడం సిగ్గుచేటని బిజెపి పాలనలో దళిత,గిరిజన మహిళలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యత వహించి ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలి ప్రవీణ్ చేరాల వంశీ అభిరామ్ శివతేజ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ లో మహిళలను అత్యాచారం చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి: బార్ అసోసియేషన్



ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోయావత్ దేశం దిగ్భ్రాంతి చెందేలా మణిపూర్ లో కుకీ మహిళల లను నగ్నంగా ఊరేగించి ,వారిని సామూహికంగా అత్యాచారం చేసి, అనేక ఇళ్లల్లో లూటీకి పాల్పడిన అమానవీయ సంఘటనలను, నిరసిస్తూ, మృగాలను వెంటనే శిక్షించాలని కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతూ న్యాయవాదులు విధులు నుండి బహిష్కరించారు అని బార్ అసోసియేషన్ వారు తెలిపారు .

## కేసీఆర్, కేటీఆర్‌ల చిత్రపటానికి పాలాభిషేకం



హైదరాబాద్ (ప్రజా పాలన ప్రతినిధి): ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ముఖ్య మంత్రి కెసిఆర్, కేటీఆర్ ల చిత్రపటానికి జల మండలిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులు పాలాభిషేకం చేశారు. తమ వేతనాలను 30 శాతానికి పెంచడంతోపాటు మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని యూనియన్ నాయకుడు నారాయణ ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు కార్యాలయం చేరుకున్నారు. స్థానికంగా ఉన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీగా కార్యాలయం వద్దకు వచ్చిన కార్మికులు పాలాభిషేకం నిర్వహించి బాణాసంచా కాల్చారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించి పనిచేస్తున్న సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు యూనియన్ రాష్ట్ర స్థాయి నాయకుడు రాంబాబు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మిలీనియం పాఠశాలలో మాక్ పోలింగ్



మధిర జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానికజీవి అకాడమీ ఆధ్వర్యంలో మిలీనియం పాఠశాలలో విద్యార్థులకు సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి తరగతికి బాలికల లీడర్, బాయ్స్ లీడర్ మరియు స్కూల్ ఎస్ పి ఆర్ బాయ్స్ మరియు గర్ల్స్ ని ఎన్నుకోవడం జరిగింది. సాధారణ ఎన్నికలు మాదిరిగానే బ్యాలెట్ పేపర్ ఎన్నికల చిహ్నాలు మరియు స్వస్తిక్ చిహ్నం, పోలింగ్ బూత్, పోలీస్, మీడియా లాగా పదో తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు మరియు విద్యార్థులకు ఎన్నికల అవగాహన కల్పించుటకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. బ్రాంచ్ హెడ్ రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఓటింగ్ లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మాక్ పోలింగ్ ఎన్నికలపై కలిగించిందన్నారు. ఎస్ పి ఎల్ గర్ల్స్ విజేతగా పెద్దప్రోలు పరిమల, ఎస్ పి ఎల్ బాయ్స్ విజేతగా శ్రావణ్ కుమార్ నిలిచారు. వీరిని పాఠశాల చైర్మన్ వెంపటి గోపీచంద్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు బ్రాంచ్ హెడ్ ఎస్ రాజేశ్వరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

## ఘనంగా కల్వకుంట్ల కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు



మధిర రూరల్ జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు మధిర పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్వర్యంలో లాంగ్ లీవ్ కేటీఆర్ అని బారి నినాదాలతో బారి బైక్ ర్యాలీ ఈ కార్యక్రమానికిముఖ్య అతిదులు గా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు రాష్ట్ర పురపాలక మరియు ఐటీ శాఖ మాత్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టి మరియు యువజన విభాగం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు హాజరైనారు. ఆత్కూరులో మండల యువజన అధ్యక్షులు అబ్బూరి రామన్ ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు అనంతరం.ఆత్కూరు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి ఆధ్వర్యంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆదరణ ఫౌండేషన్ లో గల వృద్ధులకు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కరివేద సుధాకర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరై వృద్ధులతో కలిసి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారికి నేరుగా భోజనం వడ్డించారు.అనంతరం మున్సిపాలిటీ ఆఫీసులో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, యువజన విభాగ నాయకులు బి ఆర్ ఎస్ పార్టి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీద విద్యార్థులకు వస్త్ర దానం చేసిన సిపిఎస్ హెచ్‌ఎం డాక్టర్ ప్రభు దయాల్

**ఐపీఎస్ అధికారి ఉపాధ్యాయుడైన వేళ**





మధిర జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ మధిర ను ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ అవినాష్ కుమార్ సందర్శించారు. బీద విద్యార్థులకు హెచ్ఎం సమకూర్చిన నూతన వస్త్రాలను అందించారు. బీదరికం చదువుకు అడ్డం కాకూడదంటూ కష్టపడి చదివి మంచి భవిష్యత్తులు సాధించాలన్నారు. తదుపరి పదవ తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. ఏ విధంగా చదివితే ప్రయోజనాలు ఉంటాయో వివరించారు. పాఠం చెప్పేటప్పుడు శ్రద్ధగా వింటూ ఎప్పటి సందేహాలను అప్పుడే తీర్చుకోవాలని సూచించారు. పాఠశాల ముగిసిన తర్వాత బృందాలుగా ఏర్పడి చదువుకోవాలన్నారు. చదువును మించిన సంపద మరొకటి లేదన్నారుపాఠశాల పనితీరు పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తపరిచారు. పాఠశాల నిర్వహణ, చేపడుతున్న విద్యా కార్యక్రమాలను గురించి పాఠశాల హెచ్ ఎం డాక్టర్ ప్రభు దయల్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మధిర జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు బిఆర్ఎస్ నాయకులు మొండితోక సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి.బిఆర్ఎస్ పార్టీ నాయకులుభావి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు.. శ్రీ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగాఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ మొండితోక సుధాకర్ శ్రీ నాగార్జున రావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ పుతుంబాక కృష్ణ ప్రసాద్ పాల్గొని విశేష అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం కేకు కత్తిరించి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న కేటీఆర్ కి అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన మొండితోక సుధాకర్ కి టిఆర్ఎస్ నాయకులకు అభిమానులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల జ్యోతి రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామన్న జన్మదినం వేడుకలు



ఎర్రుపాలెం జూలై 24 (ప్రజాపాలన ప్రతినిధి): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మాత్యులు యువనేత కల్వకుంట్ల తారక రామారావు 47 వ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు,ఎంపీపీ దేవరకొండ శిరీష,ఏఎంసిమాజీ అధ్యక్షులు చావా రామకృష్ణ సోమవారం ప్రజాప్రతినిదుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజే చేశారు. యువనేత రాష్ట్ర అభివృద్ధి ప్రదాత స్నేహశీలి బడుగు బలహీన వర్గాల శ్రేయసే తమ శ్రేయస్ అని ఆకాంక్షించే కేటీఆర్ నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. వైస్ ఎంపీపీ సురపనేని కోటేశ్వరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు,స్థానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్వలి,ఎంపిటిసి సంక్రాంతి కృష్ణారావు, ఎం సత్యనారాయణ, రెడ్డి,పెద్దగోపువరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు, రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తం రాజు,పెద్ద గోపవరం సర్పంచి ఇనపనూరి శివాజీ,మేనవోలు సొసైటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతి రావు, పెద్దరగోపవరం సొసైటీ డైరెక్టర్ లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,వ్యవసాయమార్కెట్ డైరెక్టర్ నారాయణ,మార్కెట్ డైరెక్టర్ తలుపులు విజయబాబు,బీసీ నాయకులు కత్తి నాగేశ్వరావు, మల్లవరపు బాలాజీ,మహిళా మండలి అధ్యక్షులు పులి శిరీష, కార్యదర్శి సరోజిని, పద్మ, బిస్మిల్లా,టౌన్ పార్టీ అధ్యక్షులు చెన్నం రాము,గుర్రాల పుల్లారెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆవులు ముత్తయ్య,జనార్దన్ రెడ్డి,కార్యదర్శి నాగరాజు,దేవరకొండ చిరంజీవి,మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి,గొల్లపూడి యాకోబు,మారబోతుల వెంకన్న, దేవరకొండ ప్రభాకర్, పల్లెకంటి సుధీర్,తోటపల్లి బాలరాజు,భీమవరం శాఖ అధ్యక్షులు చినబాబు, వెంకటేశ్వరరావు, పులి నాగయ్య, లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి,వేమిరెడ్డి బ్రహ్మారెడ్డి ,చిన్న శ్రీనివాసరావు, భద్రయ్య,కవరాజు పెద్ద శ్రీనివాసరావు, నారాయణపురం గ్రామ శాఖ సింహాద్రి వెంకటేశ్వర్లు, పామర్తి వెంకటరామయ్య, పల్లె కంటి సుబ్బయ్య, పోతుమర్తి భద్రయ్య, దిద్దుకూరు లింగయ్య,ఎం రాజశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్,నంద్రు పుల్లారావు,వెంకటేశ్వర్లు ,సగుర్తి ప్రభాకర్ రావు,బొక్క సజ్జన్ రావు,నాయకులు పాల్గొని ప్రియతమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: జడ్పీ చైర్మన్ కోవ లక్ష్మి, జెడ్పిటిసి



ఆసిఫాబాద్ జిల్లా జూలై 24 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, జెడ్పి చైర్మన్ కోవ లక్ష్మి, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు లు ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులను అభివృద్ధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుంకరి పెంటయ్య, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, నిసార్, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, సర్పంచులు భీమేష్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెం గ్రామ అభివృద్ధిలో వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, సెక్రెటరీ వేణు..



తల్లాడ, జులై 24 (ప్రజా పాలన న్యూస్): లివర్షాకాలం సీజన్ లో గ్రామప్రజలు వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, గ్రామ కార్యదర్శి పి. వేణు గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారు. గత కొన్ని రోజులుగా తమకు వేతనాలు పెంచాలని పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ప్రైవేటు వర్కర్లతో గ్రామంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరుస్తున్నారు. ఈ సందర్భంగా జోరువానలో సైతం వీడిసి చైర్మన్ మల్లికార్జున్ రావు, సెక్రెటరీ వేణు ట్రాక్టర్ నడుపుతూ చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. ట్రాక్టర్ పై గ్రామములో కలియ తిరుగుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ లో చెత్తాచెదారం పేరుకు పోవడం వల్ల దోమల చేరి ప్రజలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్నందునా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి విషయంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



ఎర్రుపాలెం జూలై 24 (ప్రజా పాలన ప్రతినిధి): మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో బీసీ కాలనీ నందు సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ద్వారా ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల తో నిర్మస్తున్న సిమెంట్ రహదారి కి సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచి జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటి అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మరియు మధిర మండల కాంగ్రెస్ఇన్చార్జి అయిన బండారు నరసింహారావు, మండల నాయకులు అనుమోలు కృష్ణారావు,తల్లపరెడ్డి రామిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, వేణు, వసంత్ కుమార్, వేమిరెడ్డి పాపిరెడ్డి, లక్ష్మణ్, బాణాల శ్రీనివాసరావు, ప్రసాద్, పురుషోత్తం,ఏసుదానం, రామిరెడ్డి,దండమూడి రవి,మిద్ద వెంకటేశ్వర్లు, కోనా ధనలక్ష్మి, నాగమల్లేశ్వరి, శీలం ఉమామహేశ్వరి, షేక్ మస్తాన్ బి,తదితరులు పాల్గొన్నారు.

## మధిర సిఐ వసంత కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బోనకల్ మాజీ జడ్పిటిసి బానోత్ కొండ




బోనకల్, జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి: మధిర సీఐ వసంత కుమార్ ను బోనకల్ మండల మాజీ జెడ్పిటిసి బానోతు కొండ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో మదిర ఎస్సైగా పనిచేసి మరల ఇదే ప్రాంతానికి సిఐగా రావడంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా బానోతు కొండ మాట్లాడుతూ...వీధి నిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, సిఐ వసంత కుమార్ నీతి నిజాయితీ గల అధికారి అని ఆయన డిపార్ట్మెంట్ పరంగా నిర్వహించే అన్ని మంచి పనులలో పూర్తిస్థాయిలో సహకరిస్తానని తెలిపారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



మధిర రూరల్ జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు వామపక్షాల ఆధ్వర్యంలో మణిపూర్ లో మహిళలను అత్యాచారం చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలియావత్ దేశం దిగ్భ్రాంతి చెందేలా మణిపూర్ లో కుకీ మహిళల లను నగ్నంగా ఊరేగించి ,వారిని సామూహికంగా అత్యాచారం చేసి, అనేక ఇళ్లల్లో లూటీకి పాల్పడిన అమానవీయ సంఘటనలను, నిరసిస్తూ, మృగాలను వెంటనే శిక్షించాలని,మధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా వామపక్షాలు నిరసన తెలుపుతూ మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పాల్గొన్నారు

## ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం జూలై తేది 24ప్రజాపాలన ప్రతినిధి :ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని క్యాంపు ఆవరణలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కేటీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నియోజకవర్గ యువజన అధ్యక్షులు జెర్కొని రాజు, నిట్టు జగదీష్, మడుపు శివసాయి, కర్ణకర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలనకు వెళ్లిన కాంగ్రెస్ నాయకుల అరెస్టు




ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు పెబ్బేరు మండల కేంద్రం జాతీయ రహదారి దగ్గర ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించడానికి వెల్లుతున్న క్రమంలో పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతిపక్ష పార్టీల నాయకులు పరిశీలించేందుకు వెళ్తే పోలీసులచేత అరెస్టులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇళ్ళను నిర్మించి ఇచ్చామన్నారు. పేద ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాజకీయ లబ్ధి కోసమే అరకొరా నిర్మించి రాజకీయ ప్రచారానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. అరుహులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరేందర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్యం, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సర్వేస్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రజక నరసింహ, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ జాంగిర్,పట్టణ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్, సాయి తేజ గౌడ్, మండల యువజన నాయకులు సాయిప్రసాద్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాలుచెదరు,ఖాతల్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్,రంగ,గంధం అంజి,పర్సాముడు,రాజు గౌడ్, విజయవర్ధన్ గౌడ్,రాజేష్, సుధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో ఎన్.సి.సి. పరేడ్లు ప్రారంభం: దూడల వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా 24 ప్రజాపాలన: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు లో ఎన్.సి.సి. పరేడ్లు 2023-24 సంవత్సరానికి గాను సోమవారం నాడు ప్రారంభించినట్లు అధికారి దూడల వెంకటేష్ తెలిపారు. ఆర్మీ అధికారి షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్.సి.సి. పరేడ్ లతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగు తారని అన్నారు.పాఠశాల స్థాయిలో ఎన్.సి.సి. వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన అదితర మంచి అలవాట్లు ఏర్పడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మీ అధికారి షబ్బీర్ మాట్లాడుతూ... కాడెట్లు ప్రతిరోజు క్రమం తప్పకుండా పరేడ్ లకు హాజరు కావాలని సూచించారు. ఎన్.సి.సి.లో తగు శిక్షణ తీసుకొని పలు రకాల క్యాంపులకు ఎంపికై మంచి గ్రేడ్ తో సర్టిఫికెట్ పొందాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు నారాయణ, సీనియర్ కాడెట్లు శ్రీజశ్విని, భాను, హేమంత్ మరియు కాడెట్లు పాల్గొన్నారు.

## మణిపూర్ సంఘటన మాయని మచ్చ

**కలకోట సర్పంచ్ యంగల దయామని**



బోనకల్, జులై 24 ప్రజాపాలన ప్రతినిధి:మణిపూర్ సంఘటన మాయనిమచ్చ అని,యావత్ ప్రపంచాన్ని ముఖ్యంగా మహిళలను, మైనార్టీ (క్రైస్తవ)వర్గ ప్రజలను ఆందోళనకు గురించేసిందని,విభిన్న మతాలకు సంస్కృతి సాంప్రదాయలకు ,ప్రపంచ శాంతికి నిలయమైన భావ స్వరూప్యం గల అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో నేడు ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని అల్లరి మూకలు ఆటపట్టిస్తూ పట్టపగులు నడి బజార్లలో నడిపిస్తూ చరవాణి చిత్రాలతో పెట్రేగిపోతుంటే ఈ దేశం ఎటు పోతుందని కలకోట సర్పంచ్ యంగల దయామణి ప్రశ్నించారు. మండలంలో కలకోట గ్రామపంచాయతీలో సోమవారం ఉదయం మీడియాతో ఆమె మాట్లాడుతూ చీమ చిట్టుక్కుమంటేనే ఒళ్ళంతా కళ్లుచేసుకొని క్షణాల్లో వాలిపోయే ఇంటెలిజెన్స్ వ్యవస్థ,బలం, బలగం, అల్లర్లను అణచివేయగల సమర్థమైన పోలీస్ వ్యవస్థ ఉన్న దేశంలో నెలలు నెలలుగా మణిపూర్ రావణ కాష్టంలో రగులుతూ ఉంటే పాలకులు ఏంచేస్తున్నట్టు అని సర్పంచ్ మండిపడ్డారు. కుకి – మైతేయి రెండు ఆదివాసీ తెగల మధ్య ఆధిపత్య గొడవలను చర్చల ద్వారా పరిష్కరించకుండా మైతేయి వర్గ బి జె పి మద్దతుదారులు ప్రయోజనానికి పెద్ద పీట వేసి కుకి వర్గ క్రైస్తవ మద్దతు దారులు ప్రయోజనాలను గాలికొదిలేసి,అగ్గి రాజేయటం కాకపోతే ఏమిటని ప్రశ్నించారు. చోద్యం వెనుక రాజకీయ కారణాలు కాకపోతే ఎందుకీ వివక్ష,ఉపక్ష అని ఆమె ప్రశ్నించారు. అంతా ప్రభుత్వానికి తెలిసే జరుగుతుందని ఇది మైనార్టీ వర్గాలను ముఖ్యంగా క్రైస్తవులను మత ప్రాతి పదికన అణగ తొక్కటమేనని, మైనార్టీ వర్గ(క్రైస్తవ)ప్రజలను భయ బ్రాంతులను గురిచేసి మరోసారి రాజకీయ ప్రయోజనాన్ని పొందటం కోసమే నని అన్నారు. మయన్మారు సరిహద్దులనుండి అక్రమ చొరబాట్లను ఎందుకు అడ్డుకోలేక పోతుందని ఇది కేంద్ర ప్రభుత్వ నిఘా విఫల్యమేనని అన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకొంటే ఏం లాభమని నేడు ప్రపంచం ఈ విషయాన్ని మణిపూర్ మహిళల ఆత్మగౌరవ సమస్య గా చూడటం లేదని,భారతీయ మహిళల సమస్యగా చూస్తూ స్త్రీల ఔన్నత్యాన్ని వారి స్థితిని చూసి జాలిపడుతుందన్నారు. ఇది ప్రజా స్వామ్యానికి పెను ప్రమాదకరం అన్నారు. మహిళా ప్రజాప్రతినిధిగా మణిపూర్ మారణఖాండను ఖండిస్తున్నా నన్నారు. ఇటువంటి చర్యలు జరుగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోని నిందుతులను కఠినంగా శిక్షించాలని సర్పంచ్ అన్నారు.

## ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



బోనకల్, జూలై 24 ప్రజాపాలన ప్రతినిధి:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర మంత్రిగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ రాష్ట్రంలో ప్రపంచస్థాయి పేరుగాంచిన పరిశ్రమలు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు కృషిచేసిన ఘనత, యూత్ ఐకాన్ గా యువతకు ఆదర్శంగా నిలిచి భారీ స్థాయిలో ఉద్యోగ కల్పన కల్పించిన ఘనత కేటీఆర్ దేనని వారు తెలిపారు. పార్టీ ప్రతిష్టకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ దేశంలో ఏ పార్టీ కార్యకర్తలకు కూడా అండగా లేని విధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలపడుతున్న తీరును కొనియాడారు. రానున్న రోజుల్లో సైతం సీఎం కెసిఆర్ సారథ్యంలో యువనేత కేటీఆర్ మార్గదర్శకంలో తెలంగాణ రాష్ట్రం, బిఆర్ఎస్ పార్టీ సమగ్ర అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేటీఆర్ లాంగ్ లీవ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోదుగు నాగేశ్వరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, నాయకులుఎనగల మురళి, ఇటికాల శ్రీనివాస్ రావు, సాదినేని శ్రీనివాసరావు, వడ్డే నరేష్, కంచర్ల బాబు, కొనకంచి నాగరాజు, షేక్ నజీర్ , షేక్ సైదా, పటాన్ అజిత్, ముక్కుపాటి వీరయ్య, వెంగళ రవి, షేక్ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 24ప్రజాపాలన ప్రతినిధి: సిఐటియు ఆధ్వర్యంలో 19వ రోజు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా యాచారం ఎంపీడీవో ఆఫీస్ ముందు వర్షాన్ని లెక్కచేయకుండా మోకాళ్ళ మీద నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ హాజరై మాట్లాడుతూ 19 రోజులు గడుస్తున్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టు ఉందని అన్నారు. ళీ దున్నపోతు మీద వర్షం వస్తే ఎలా ఉంటదో కేసీఆర్ మీద అట్లనే ఉ ంది అన్నారు. ళీ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి, వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ. 19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నరేందర్ శరణం రాము కృష్ణ లాలయ్య అంజయ్య జగన్ లింగం కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



ప్రజా పాలన ప్రతినిధి కొందుర్గు: కొందుర్గ్ మండల కేంద్రంకి చెందిన బీజేపీ పార్టీ నాయకులు పెరుమాళ్ళ చంద్రశేఖర్, గణేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అన్ని వర్గాలకు, అన్ని కుల సంఘాలు, కుల వృత్తులకు ప్రభుత్వం చేయూతనిస్తుంది పేద మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని అన్నారు తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమం, సర్వమత సమ్మేళనంతో ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త పాటుపడి ఉండాలని కోరారు. ప్రతి కార్యకర్తను పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని ఆపద సమయంలో ఆదుకుంటుందని అన్నారుపార్టీలో చేరినవారు: సాయి తేజ, మణికంఠ, వెంకటేష్, మహేష్, వరుణ్, మనికాంత్, భరత్, రవి, ప్రశాంత్, బాబు, నవీన్, ఈ. రాజు, నందు, మల్లేష్, శ్రీశైలం, శ్రీను, రఘుపతి తదితరులు.

## వీధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి



ఇబ్రహింపట్నం జూలై తేది 24 ప్రజాపాలన ప్రతినిధి మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంనికి చెందిన గొర్రెల కాపరి పాక యాదయ్య ఆదివారం రోజున గొర్రెల మంద పై వీద్ది కుక్కలు దాడి ఈ దాడిలో 8 గొర్రెలు అక్కడే అక్కడే మృతి చెందడం జరిగింది ఒక లక్ష రూపాయలు నష్టం జరిగింది ఈ గొర్ల కాపరుని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మంచాల ఎంపీడీవో కి అఖిలభారత యాదవ సంఘం మంచాల మండల అధ్యక్షులు గజ్జి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జెనిగే వెంకటేష్, పోచమోని కృష్ణ, ఆవుల శ్రీను, పోలేమోని మల్లేష్, కసరమోని మహేందర్, పోలేమోని బుక్షపాతి, బోయిని నరసింహ, జక్కుల యాదయ్య,తాళ్లపల్లి గూడా యాదవ సంఘం అధ్యక్షులు పాక జంగయ్య, పొలమోని శ్రీశైలం, జెనిగి మహేష్, కస మల్లయ్య, పగడాల వెంకటేషే యాదవ్ లో , మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య సమితి నియోజకవర్గ కార్యదర్శిగా ఎర్ర నర్సింలు



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: ప్రజా చైతన్య సమితి నియోజకవర్గం కార్యదర్శిగా ఎర్ర నరసింహులు కు తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నరసింహులు నియామకం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నరసింహులు మాట్లాడుతూ ప్రజలు చైతన్యవంతులు అయినప్పుడే మన హక్కులు కాపాడుకుంటాం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది రైతులకు సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఫర్టిలైజర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అకాల వర్షాలకు పంట నష్టం జరిగిన రైతుల పంటలకు పంట నష్టం ఇవ్వాలని ఆయన అన్నారు టిఆర్టి నోటిఫికేషన్ వేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు విద్యా వైద్యం పేద మధ్య తరగతి ప్రజలకు అందేటట్లుగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య సమితి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు రావుల పరమేష్ నాయకులు దండు సత్యం ప్రవీణ్ కడుమూరు సత్యం చీర శ్రీనివాస్ మైపాల్ మహేందర్ వెంకటయ్య రవి తదితరులు పాల్గొన్నారు

## ఆళ్లపాడు గ్రామంలో సి ఎస్ సి వారి ఉచిత వైద్య శిబిరం



బోనకల్, జూలై 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సిఎస్ సి వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రారంభించారు. అనంతరం కొనసాగుతున్న వైద్యశిబిరాన్ని సర్పంచ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ రోగులకు పరీక్షలు నిర్వహిస్తూ, దాదాపు 50 రకాల రోగాలకి సంబంధించిన వైద్య పరీక్షలను లేబర్ కార్డు కలిగి ఉన్నవారికి ఉచితంగా చేస్తున్నామని తెలియజేశారు. క్యాంప్ ఇంచార్జ్ జి .శ్రీనివాసరావు మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్నవారికి మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, కావున లేబర్ కార్డు ఉన్న వారు దాని ప్రాధాన్యత తెలుసుకొని వైద్య శిబిరం వద్దకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు డాక్టర్ సాయికిరణ్ వారి బృందం చేస్తున్న వైద్య సేవలను అభినందించారు. అలాగే వైద్య శిబిరానికి కావాల్సిన సౌకర్యాలను సర్పంచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని విడుదల చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ

ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: దళిత జర్నలిస్టుల ఆత్మగౌరవ సభ



కరపత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించిందని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈనెల 29న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవనంలో నిర్వహించే ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్టు నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పార్వతి, సుమతి, సువర్ణ, పద్మ, మహిళ సంఘం అధ్యక్షురాలు జ్యోతి, దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి నలవాల విజయ్, రాష్ట్ర నాయకులు పెద్ది గారి స్వామి, జిల్లా నాయకులు మిద్దె రాములు, రంజిత్ కుమార్, మండల అధ్యక్షులు గాడిమూడి మన్యం, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగిరెడ్డి, పాల్గొన్నారు.

